www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

# జిల్లా అనుబంధం

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

Volume : 13 | Issue : 323 | Rangareddy | Editor : Yela Purushothom | 10,Tuesday,February,2026 | Pages : 4+ | Price : 3/-

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్,కౌంటింగ్ సెంటర్‌లను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 నగర నిజం :వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం వికారాబాద్ పట్టణంలోని మేరీ నాట్ స్కూల్ నందు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా అదనపు కలెక్టర్ సోమవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి, తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని తెలిపారు. సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సదుపాయాల కల్పన విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని అన్నారు.

## జగిత్యాల్ నియోజకవర్గం స్థాయి సీఎం కప్ పోటీలలో రాయికల్ వివేకవర్ధిని పాఠశాల విద్యార్థుల ప్రతిభ







రాయికల్ ఫిబ్రవరి 09 (నగర నిజం) జగిత్యాల నియోజకవర్గం స్థాయి సీఎం కప్ పోటీలలో వివేకవర్ధిని పాఠశాల విద్యార్థులు నెట్ బాల్ పోటీలో బాలికల విభాగము మరియు బాలుర విభాగం లో ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిలు కైరం సత్యం మరియు పి ఈ టి భీమేష్ మరియు పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.

## వికారాబాద్‌లో సీఎం కప్ పోటీలు

- జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఏ. సత్తార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 నగర నిజం :రెండో విడత సీఎం కప్ పోటీలలో భాగంగా (రూరల్ టు గ్లోబల్) పోటీలు మండల స్థాయి క్రీడలు పోటీలు ముగించుకొని ఫిబ్రవరి 9 తేదీ న వికారాబాద్ నియోజకవర్గం స్థాయిలో స్థానిక బ్లాక్ గ్రౌండ్ వికారాబాద్ నందు వివిధ క్రీడా పోటీలు నిర్వహించబడినవి.ఈ పోటీల్లో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకి బహుమతులు అందజేయుటకు. జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి, ఎంపీడీవో , మరియు వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విజయం వైపు దూసుకుపోతున్నా 23వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థినీ పోకబత్తిని అనిత



ఖమ్మం:(నగర నిజం బ్యూరో) ఫిబ్రవరి 9,ఖమ్మం ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో 23వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పోకబత్తిని అనిత గడప గడపకు తిరుగుతూ ప్రజలకు చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా తను మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. "పేదలు, మధ్యతరగతి, బలహీన వర్గాల సంక్షేమమే మా లక్ష్యం. 23వ వార్డును సుందరంగా మార్చి, అభివృద్ధి ఏమిటో చూపిస్తాను" అని హామీ ఇచ్చారు.చేతి గుర్తుకు ఓటు వేస్తే జీవితాంతం సేవ చేస్తానని ప్రజలకు హృదయపూర్వక అభ్యర్థన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళలు, కాలనీవాసులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పొంగులేటి ఆశీస్సులతో గెలవబోతున్న నాయకుడు బైరు కోటేశ్వరరావు



- ప్రజా సమస్యలపై పట్టున్న నాయకుడు మన మన కోటేశ్వరరావు
- 13 డివిజన్ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టిన మంత్రి పొంగులేటి
- కాంగ్రెస్ అభ్యర్థికి ప్రజాసంఘాల మద్దతు

ఖమ్మం :(నగర నిజం బ్యూరో)ఫిబ్రవరి 9,ఖమ్మం ఏదులాపురం మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 13వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బైరు కోటేశ్వరరావు ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. ప్రచారంలో భాగంగా డివిజన్‌లోని కాలనీలు, బస్తీల్లో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి మద్దతు కోరుతున్నారు. డివిజన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్య, ఆరోగ్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలుపుతూ వార్డులు ఏ సమస్యలున్నా అనునిత్యం మీకు అందుబాటులో ఉండే వ్యక్తిని కావున హస్తం గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో తనతో పాటుగా పార్టీ కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## తన గెలుపుకై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న బానోత్ భాస్కర్

- గెలిచే అభ్యర్థిని నేనే అంటూ ధీమా వ్యక్తం చేస్తున్న బానోత్ భాస్కర్

ఖమ్మం: (నగర నిజం బ్యూరో)ఫిబ్రవరి 9..ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం 24వ కౌన్సిలర్ కాంగ్రెస్ అభ్యర్థి బానోత్ భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ వార్డులో మంత్రి విస్తృత ప్రచారం నిర్వహించారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎదలపురం మున్సిపాలిటీలో ఏ సమస్యలున్నా పరిష్కరించి ప్రజలకు మేలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు ఈనెల 11 న జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్డులను గెలిపించి ప్రజలు అభివృద్ధి ఫలాలను అందుకోవాలన్నారు.

## మైనర్ బాలికపై దాడి చేసిన నిందితుడికి జైలు శిక్ష

- 20 వేలు జరిమాన విధించిన న్యాయస్థానం
- మహిళలు, చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 నగర నిజం :వికారాబాద్ జిల్లాలో సంచలనం సృష్టించిన మైనర్ బాలిక లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష మరియు 20 వేల రూపాయల జరిమానా విధిస్తూ వికారాబాద్ కోర్టు సోమవారం నాడు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసు వివరాలను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా వెల్లడించారు.2023లో వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం: 150/2023 ప్రకారం.. వికారాబాద్ మండలానికి చెందిన అత్వెల్లి నరేందర్ (అలియాస్ నరేష్) అనే వ్యక్తి ఒక మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై పోలీసులు పోక్సో చట్టం మరియు ఇతర ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేపట్టారు.ఈ కేసు విచారణ వికారాబాద్‌లోని మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి సిహెచ్. చంద్ర కిషోర్ సమక్షంలో జరిగింది. పోలీస్ అధికారులు సమర్పించిన శాస్త్రీయ సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి, నిందితుడిపై నేరం రుజువు కావడంతో అతనికి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు 20 వేల రూపాయల జరిమానా విధించారు. అంతేకాకుండా, బాధితురాలి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పరంగా రూ. 5 లక్షల నష్టపరిహారాన్ని అందజేయాలని కోర్టు ఆదేశించింది.నిందితుడికి కఠిన శిక్ష పడేలా పకడ్బందీగా వ్యవహరించిన అధికారులను మరియు సిబ్బందిని ఎస్పీ స్నేహ మెహ్రా ప్రత్యేకంగా అభినందించారు. నాటి దర్యాప్తు అధికారులు టి. శ్రీను (అప్పటి వికారాబాద్ సి.ఐ), బి.వి. సత్యనారాయణ (అప్పటి వికారాబాద్ ఎస్‌డిపిఓ), అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెరాజ్ ఫిర్దోస్, ప్రస్తుత సీఐ కె. రఘు కుమార్, కోర్టు లైజనింగ్ ఎస్. నిరంజన్ గౌడ్, భరోసా సెంటర్ ప్రతినిధులు శ్వేత (ఎస్ఐ), కీర్తి ఆకుల, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ ఎల్. నరేందర్ (ఏ.ఎస్.ఐ), జి. మణిక్ ప్రభు (పీసీ)లను ఎస్పీ ప్రశంసించారు.మహిళలు మరియు చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా లేదా నేరాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని ఆమె స్పష్టం చేశారు.

## తూప్రాన్‌లో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం ముమ్మరం

- చివరి రోజున ప్రచారంలో పాల్గొన్న ఇన్చార్జి బూరుగుపల్లి ప్రతాపరెడ్డి
- కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి
- గడప గడపకు తిరిగి అభివృద్ధి పనుల కరపత్రాల పంపిణీ



మెదక్ బ్యూరో : నగర నిజం: తూప్రాన్, ఫిబ్రవరి 9 మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 16 వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ చివరి రోజున ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించింది. గజ్వేల్ బిఆర్ఎస్ ఇన్చార్జి బూరుగుపల్లి ప్రతాపరెడ్డి ప్రచార కార్యక్రమంలో పాల్గొని వార్డులలో గడప గడపకు వెళ్లి ప్రజలను కలిశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించే కరపత్రాలను పంపిణీ చేస్తూ, తూప్రాన్ మున్సిపల్ అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి 16 వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్లూరి హరికృష్ణ, నరేందర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థి రచన ధనరాజ్, ఆంజనేయులు గౌడ్, జింక రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణలో సర్పంచ్‌లకు కొత్త అధికారాలు

- అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యత సర్పంచ్‌లకే
- అక్రమాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం
- సర్పంచ్ చైర్మన్‌గా 11 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు
- పౌష్టికాహార నాణ్యత, పంపిణీని తనిఖీ చేయనున్న ఈ కమిటీ
- పిల్లలు, గర్భిణులకు పోషకాలు అందేలా చూడటమే లక్ష్యం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 నగర నిజం :తెలంగాణలోని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అధికారాలు అప్పగించింది. ఇకపై అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను పూర్తిగా సర్పంచ్‌లే చూసుకోనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. పౌష్టికాహారం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి, అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.గతంలో రెండేళ్లపాటు గ్రామాల్లో ఎన్నికైన పాలకవర్గాలు లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ పూర్తిగా గాడితప్పింది. చాలాచోట్ల పౌష్టికాహారం పక్కదారి పడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఇటీవలే కొలువుదీరిన కొత్త పంచాయతీ పాలకవర్గాలకు ఈ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సర్పంచ్‌ల నేతృత్వంలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనుంది.ఈ కమిటీకి సర్పంచ్ చైర్మన్‌గా వ్యవహరించనుండగా, మొత్తం 11 మంది సభ్యులు ఉంటారు. అంగన్‌వాడీ టీచర్ కన్వీనర్‌గా, ఏఎన్ఎం, స్కూల్ సైన్స్ టీచర్, ఒక రిటైర్డ్ ఉద్యోగి, చిన్నారుల తల్లులు ఇందులో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ప్రతి నెలా కేంద్రాలకు అందుతున్న బియ్యం, పప్పు, బాలామృతం, గుడ్లు, పాలు వంటి సరుకుల నాణ్యతను, పంపిణీని తనిఖీ చేస్తుంది. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు అందుతున్న భోజనాన్ని కూడా పరిశీలిస్తుంది. లక్షల రూపాయల విలువైన పోషకాహారం లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చూడటమే ఈ కమిటీ ప్రధాన విధి.ం

# జగిత్యాల జిల్లా....సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన






రాయికల్ ఫిబ్రవరి 09 (నగర నిజం) జగిత్యాల్ జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు రాయికల్ పట్టణం లోని zphs girls high స్కూల్ నందు పోలీస్ కళాబృందం వారు సైబర్ క్రైమ్,గంజాయి నిర్మూలన, షీ టీమ్, మానవ అక్రమ రవాణా,సైబర్ మోసాలు,నివారణ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన,కల్పించడం జరిగింది. కార్యక్రమం భాగంగా కళాబృందం సభ్యులు పాటలు పాడుతూఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి ఫిర్యాదు చేయాలని,యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు రవీందర్ అలీ రాజా గంగ జమున సత్యనారాయణ నాగరాజు పద్మజ తిరుమల వనిత శ్రీకాంత్ గంగాధర్ పోలీస్ సిబ్బంది పూజిత కమల్ రమేష్ సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ రోడ్డు షో

- తూంకుంట నర్సారెడ్డి, బండి రమేష్ నేతృత్వంలో ప్రచారం
- చేతి గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని పిలుపు
- కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన నేతలు





మెదక్ బ్యూరో : నగర నిజం : తూప్రాన్, ఫిబ్రవరి 9:తూప్రాన్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రోడ్డు షో నిర్వహించారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి మరియు కాంగ్రెస్ నాయకుడు బండి రమేష్ నేతృత్వంలో తూప్రాన్ మున్సిపల్ బస్టాండ్ ఆవరణలో ఈ రోడ్డు షో జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపల్ గజ్వేల్ మున్సిపల్ తరహాలో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి 16 వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. అర్హులైన రైతులకు రుణమాఫీ, గృహాలకు ఉచిత విద్యుత్, ఉచిత సన్నబియ్యం పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం వంటి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం ప్రకటించిన ఆరు హామీలలో ఐదింటిని అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 16 వార్డుల అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చిలుకూరు ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జొన్నాడ రాధిక సత్యనారాయణ ను గెలిపించాలని విజ్ఞప్తి



మొయినాబాద్,ఫిబ్రవరి 09 (నగర నిజం): మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు గ్రామంలో గల 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా జొన్నాడ రాధిక సత్యనారాయణ ని అభివృద్ధి చేసేందుకు మున్సిపల్ ఎన్నికల్లో పోటీలో ఉన్నానని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆమె ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీకి చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. చిలుకూరు బాలాజీ టెంపుల్ గ్రామంలో మున్సిపల్ ఎన్నికల్లో తనను ఆదరించి అభిమానించి గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అభివృద్ధి సంక్షేమ పథకాలు మరిన్ని చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు అందరూ సహకరించి ఆదరించి అభిమానించి గెలిపించి ఆశీర్వదించాలని కోరారు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా అన్ని రంగాలలో ఆదర్శంగా అభివృద్ధిష చేసేందుకు అందరితో కలిసి పని చేస్తానని పేర్కొన్నారు సురంగల్ మున్సిపల్ 1వ వార్డులో ఒక్కసారి అవకాశం ఇచ్చి గ్రామ అభివృద్ధికి సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని జొన్నాడ రాధిక సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు జరగ నిన్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రభుత్వం ద్వారా మరెన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు జరుగుతాయని అన్నారు వాటికోసం తాను శాయశక్తుల ప్రజల అభివృద్ధి సంక్షేమ అభివృద్ధి ఎంతో కృషి చేస్తానని పేర్కొన్నారు ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు శాయశక్తుల తోడ్పడుతానని తెలిపారు ఈ సదా అవకాశం కోసం కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని చేయి గుర్తుకు ఓటేసి 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా రాధిక సత్యనారాయణ ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి ఎమ్మెల్యే కాల యాదయ్య.చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్ మండల పార్టీ అధ్యక్షులు మానేయ ఈ ప్రచార కార్యక్రమంలో చిలుకూరు బాలాజీ టెంపుల్ గ్రామ ప్రజలు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానలు యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ 60 గజాల ప్లాటు ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఇప్పిస్తామని మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి పేర్కొన్నారు ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అప్పుడు ఇచ్చిన ఇండ్లే ఇప్పుడు ఉన్నాయని తెలిపారు ప్రజలు గమనించి కాంగ్రెస్ పార్టీ ఓటేసి గెలిపించాలని రంజిత్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# 5వ ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ కప్ 2026 పోటీలో ఇండియా తరపున సిల్వర్ మెడల్ సాధించిన హర్ష రత్నాకర్




కూకట్పల్లి ఫిబ్రవరి 09,(నగర నిజం ప్రతినిధి) :5వ ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ కప్ 2026 పోటీలలో ఇండియా తరపున పాల్గొన్న హైదరాబాద్ వాసి హర్ష రత్నాకర్ సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన 5వ ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ కప్ 2026 పోటీలలో సుమారు 1000 మంది అతిలెటిక్స్ క్రీడాకారులు, 20 గ్రేట్ బ్రిటన్ సింగపూర్ మలేషియా ఇరాన్ ఇరాక్ పాలస్తీనా కజకిస్తాన్ ఘుజకిస్తాన్ అల్జీరియా దేశాలు పాల్గొనగా భారత దేశం తరపున పాల్గొని 81 కిలోల విభాగంలో సిల్వర్ మెడల్ ఇరాక్ పై ఇండియా మెడల్ సాధించడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. అనంతరం బంధుమిత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# స్వర్ణ పతకం సాధించిన విద్యార్థిని ఆధ్యా వందనం







ద

సరూర్ నగర్, 09, ఫిబ్రవరి (నగర నిజం) :సరూర్ నగర్ పరిధిలోని యూనిసెంట్ పాఠశాల విద్యార్థిని ఆధ్యా వందనం జాతీయస్థాయి అంతర్ పాఠశాల క్రీడా పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచింది. తైక్వాండో అండర్ ఇరవై రెండు కిలోల విభాగంలో పోటీ పడిన ఆధ్యా వందనం స్వర్ణ పతకం సాధించి పాఠశాలకు రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది.కుంచెట్టి ఖేల్ క్షేత్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో ఆధ్యా వందనం ధైర్యం నైపుణ్యంతో కూడిన ఆటతీరును ప్రదర్శించి విజేతగా నిలిచింది. ఈ విజయానికి కోచ్ అశోక్ ముంగాల అందించిన శిక్షణతో పాటు కార్యదర్శి మాస్టర్ సురేందర్ బాబు అందించిన మార్గదర్శకత్వం ప్రధాన కారణమని పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఈ సందర్భంగా యూనిసెంట్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు ఆధ్యా వందనాన్ని అభినందించి ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# అక్రమ ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్





భూదాన్ పోచంపల్లి, 9, ఫిబ్రవరి (నగర నిజం ఎడిటర్ ఏలే పురుషోత్తం) :యాదాద్రి భువనగిరి జిల్లాలోని భూదాన్ పోచంపల్లిలో అక్రమ ఇటుక బట్టీలు అడ్డు అదుపు లేకుండా కొనసాగుతున్నాయి. కోట్ల రూపాయల వ్యాపారం సాగుతున్నప్పటికీ కార్మికులకు ఎలాంటి భరోసా కల్పించకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మైనింగ్ అనుమతులు, విద్యుత్తు అనుమతులు, పాఠశాలలు, వైద్య సదుపాయాల అనుమతులు లేకుండానే ఇటుక బట్టీలు విచ్చలవిడిగా నడుస్తున్నాయని ఆరోపిస్తున్నారు. అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు. వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు తీసుకొని వాణిజ్య వ్యాపారం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. మట్టి ఎక్కడి నుంచి తెస్తున్నారు, ఎంత పరిమాణంలో తవ్వకాలు జరుగుతున్నాయి అనే వివరాలకు స్పష్టత లేదని పేర్కొంటున్నారు. బాల కార్మికులు ఎంతమంది పనిచేస్తున్నారన్న లెక్కలు కూడా లేవని చెబుతున్నారు. కార్మికుల జీతాలు తప్పనిసరిగా బ్యాంకు ఖాతాల ద్వారా చెల్లించాలనే నిబంధనలు పాటించకపోవడం గమనార్హం. స్వార్థ ప్రయోజనాల కోసం వ్యవసాయ భూములను మట్టితో పోసి పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ ఇటుక బట్టీలపై తక్షణమే చర్యలు తీసుకొని లెక్కపత్రాలు పరిశీలించాలని, ప్రభుత్వ అధికారులు బాధ్యతగా స్పందించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు భంగం కలగకుండా కఠిన నియంత్రణలు అమలు చేయాలని కోరుతున్నారు.

# రావల్‌కోల్‌లో అంగరంగ వైభవంగా మల్లన్న స్వామి కళ్యాణం











ఎల్లంపేట్, 9, ఫిబ్రవరి (నగర నిజం) :మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలో రావల్ కోల్ మల్లికార్జున స్వామి యాదవ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మల్లన్న స్వామి (ఖ్యాతమ్మ బోరంబి, ఎల్లమ్మ) కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులతో దేవాలయ ప్రాంగణం కిటకిటలాడింది. వేద మంత్రోచ్చారణలు, యాదవ పండితులతో, మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా కళ్యాణ కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా శివరాత్రి ముందు వారంలో మల్లన్న స్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఆరు రోజులపాటు ఈ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని చెప్పారు. ఈ ఉత్సవాల్లో మల్లన్న స్వామి కళ్యాణం, కుండపోచమ్మ ,అగ్నిగుండాలు, బోనాలు, ఖ్యాతమ్మ బోరంబి,ఎల్లమ్మ కళ్యాణం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. అలాగే ఈ ఆరు రోజులపాటు భక్తులు ఉపవాస దీక్షలో ఉంటూ మల్లన్న స్వామిని వేడుకుంటారని తెలిపారు. భక్తులు భక్తిశ్రద్ధలతో చేసిన మొక్కులు తప్పకుండా నెరవేరుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసి క్రమబద్ధంగా దర్శనాలు కల్పించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో స్థానిక ప్రజాప్రతినిధులు, యాదవ సంఘం కమిటీ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక గ్రామ ప్రజలు, కాలనీ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని మల్లన్న స్వామి ఆశీస్సులు పొందారు. భక్తుల పాల్గొనడంతో రావల్ కోల్ ప్రాంతమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.





# అబ్దుల్లాపూర్ మెట్ పరిధిలో విద్యుత్ సరఫరా నేడు తాత్కాలికంగా నిలిపివేత



అబ్దుల్లాపూర్ మెట్, 9 ఫిబ్రవరి (నగర నిజం) :వేసవి కార్యాచరణ పనులు, చెట్ల తొలగింపు కార్యక్రమాల నిమిత్తం అబ్దుల్లాపూర్ మెట్ సెక్షన్ పరిధిలో మంగళవారం విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. 3311 కిలోవోల్ట్ అబ్దుల్లాపూర్ మెట్ ఉపకేంద్రం నుంచి వెలువడే 11 కిలోవోల్ట్ అబ్దుల్లాపూర్ మెట్ పట్టణ ఫీడర్‌కు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదు. అదే విధంగా 11 కిలోవోల్ట్ సంగి ఫీడర్, 11 కిలోవోల్ట్ అనాజ్ పూర్ ఫీడర్లకు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ నిలిపివేత ఉంటుంది. 3311 కిలోవోల్ట్ అబ్దుల్లాపూర్ మెట్ ఉపకేంద్రం నుంచి వెలువడే 11 కిలోవోల్ట్ బాటసింగారం ఫీడర్‌కు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. ఈ కారణంగా అబ్దుల్లాపూర్ మెట్ పట్టణం, గండి చెరువు, ఇనాంగూడ గ్రామాలు, సంబంధిత పరిశ్రమలు ప్రభావితమవుతాయని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మీ ఇంటి బిడ్డగా ఆదరించండి..అభివృద్ధి చేస్తా

- ఆశీర్వదించి గెలిపిస్తే... 5వ వార్డు ప్రజలకు అండగా ఉంటా
- ' హస్తం ' గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి
- 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెద్దగారి మణికీర్తి



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 9 ( నగరనిజం ) : ఐదేళ్ల కాలంలో 5వ వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఇబ్రహీంపట్నం మునిసిపాలిటీ 5వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పెద్దగారి మణికీర్తి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 5వ వార్డులో ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో 5వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం 5వ వార్డులో ఇంటింటా విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ... తాను గెలిచిన వెంటనే వార్డులో వాటర్ ట్యాంక్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు. ప్రజా సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తనను ఆశీర్వదించి.. గెలిపిస్తే 5వ వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంతో పాటు వార్డు అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. వార్డు ప్రజలు బాధ్యతగా గెలిపిస్తే అంతకుమించి అదే బాధ్యతతో పనిచేస్తానని అన్నారు. 5వ వార్డు అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తానని తెలిపారు. వార్డులో కనీస వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మున్సిపాలిటీలో 5వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శాయ,శక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. వార్డు ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉంటూ నిస్వార్థంగా సేవలందిస్తానని అన్నారు. 5వ వార్డు ప్రజలంతా తనను ఆదరించాలన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో వార్డుకు నిధులు వెచ్చించి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు చేరవేసేలా కృషి చేస్తానని తెలిపారు. కావున మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుకు వేసి తనను కౌన్సిలర్ గా గెలిపించాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు. వార్డు ప్రజలంతా నిండు మనస్సుతో చల్లని దీవెనలతో ఆదరించి ఆశీర్వదించాలని మణికీర్తి కోరారు.

# మహిళా సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 9 ( నగరనిజం ) : మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని సర్పంచ్ మానిపాటి శోభ కుమార్ అన్నారు. సోమవారం మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో సుందరయ్య నగర్ కాలనీలో ఎన్ఆర్జీఎస్ నిధులతో ద్వారా డ్వాక్రా సంఘం మహిళా భవనానికి గ్రామ సర్పంచ్ శోభకుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శోభ మాట్లాడుతూ... మహిళా సంఘాల ద్వారా రుణాలు పొంది మహిళలు మరింత వృద్ధి సాధించి సంఘాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఈ మల్లారెడ్డి, ఏపీఎం శేఖర్ గౌడ్, సీసీ యాదగిరి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు లాలగారి మనేమ్మ, సాతిరి సత్యం పున్నం రాము, అనంగళ్ల జగన్నాథం మొగ్రి ఐలయ్య, కొండిగారి శ్రవణ్, మాడుగుల బాలమణి, మంకు మమత, మొహమ్మద్ ఇమ్రాన్, గ్రామ పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్, ఎండి షాకీర్, మహిళ సంఘాల వివో సాతిరి కవిత, సంతోష, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమాలపై నిషేధం

- పోలింగ్, కౌంటింగ్ సందర్భంగా మద్యం, కల్లు దుకాణాలు మూసివేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 9 ( నగరనిజం ) : మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న ఆమన్ గల్, చేవెళ్ళ, ఇబ్రహీంపట్నం, షాద్నగర్, మొయినాబాద్, శంకర్ పల్లి మున్సిపాలిటీల పరిధిలో ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి బృందాలు, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. కాగా, మున్సిపల్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఈ నెల 9వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటల నుండి 11వ తేదీ పోలింగ్ ముగిసేంత వరకు మద్యం షాపులను, కల్లు దుకాణాలను మూసివేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను పురస్కరించుకుని ఈ నెల 13న కూడా మద్యం, కల్లు దుకాణాలు మూసివేయాలని, కౌంటింగ్ ముగిసేంత వరకు డ్రై డే అమలు లో ఉంటుందని తెలిపారు. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీల పరిధిలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు ఈ నెల 10వ తేదీన సెలవు ఉంటుందని, పోలింగ్ రోజు అనగ ఈ నెల 11వ తేదీన ఎన్నికలు జరిగే మున్సిపాలిటీల పరిధిలో అన్ని ప్రవేటు / ప్రభుత్వ విద్యా సంస్థలు, కార్యాలయాలు, ప్రభుత్వ / ప్రైవేటు సెక్టార్ సంస్థలు , వాణిజ్య సంస్థలలో పని చేసే ఉద్యోగులకు వారి ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా సెలవు ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

# తైక్వోండోతో ఆత్మరక్షణ..

- బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ ఎంతగానో ఉపయోగ పడుతుంది
- గురుకుల పాఠశాలలో మెరుగైన శిక్షణ ఇస్తున్న తైక్వోండో 5వ డాన్ బ్లాక్ బెల్ట్,
- జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్,
- కోచ్ లు కుశాల్, ప్రశాంత్..



తాండూర్ ఫిబ్రవరి 9:తైక్వోండో ద్వారాబాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ ఎంతగానో ఉపయోగ పడుతుందని 5వ డాన్ బ్లాక్ బెల్ట్, జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్,కోచ్ లు కుశాల్, ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా హైదరాబాద్ రోడ్డు మార్గాన గల గురుకుల్ పాఠశాల, కళాశాల (బాలికలు) లో గత మూడు నెలలు పాటు తైక్వోండో శిక్షణ ను బాలికలకు ప్రిన్సిపల్ ప్రవీణ ఆధ్వర్యంలో.. మాస్టర్ మనోహర్, కోచ్ లు కుశాల్, ప్రశాంత్ లు బాలికలకు మెరుగైన తైక్వోండో శిక్షణలో భాగంగా జూడో, త్రోస్, నూన్ చాక్, తదితర టెక్నిక్ లను కొనసాగిస్తున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తైక్వోండోతో ఆరోగ్యం, ఆత్మ విశ్వాసంతో పాటు క్రమ శిక్షణ పెంపొదిస్తుందని అన్నారు. అదేవిదంగా తైక్వోండో ఒలింపిక్ క్రీడగా గుర్తింపు పొందిందని అన్నారు. తనను తాను రక్షించు కునేందుకు బాలికలకు తైక్వోండో ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో గురుకుల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రానున్న మూడేళ్లలో తాండూర్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

- నర్సింగ్ కాలేజీ తాండూర్ కే దక్కుతుంది..
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్పష్టికరణ




తాండూర్ ఫిబ్రవరి 9::రానున్న మూడేళ్లలో తాండూర్ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో 36స్థానాలను కైవసం చేసుకుని కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. గత పాలకుల హయాంలో తాండూర్ అభివృద్ధి జరుగలేదని విమర్శించారు. మరోవైపు.. 2028 నాటికీ తాండూర్ ప్రగతి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. సి ఎం సహకారాలతో రోడ్ల పనులు పూర్తి చేసినట్లు, రైల్వే బ్రిడ్జి నిర్మాణం కోసం సిఎం, కేంద్రం సహకారాలతో నిధులు తీసుకురావడం జరిగిందని వివరించారు. నర్సింగ్ కాలేజీ తాండూర్ కే దక్కుతుందని తెలిపారు. డిసిసి అధ్యక్షులు ధారాసింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, రవీందర్, మురళీ గౌడ్, రావుఫ్, అమీర్ తదితర నాయకులు ఉన్నారు.

# పోలింగ్ దృష్ట్యా ప్రచార కార్యక్రమాలపై నిషేధం

- పోలింగ్, కౌంటింగ్ సందర్భంగా మద్యం, కల్లు దుకాణాలు మూసివేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 నగర నిజం: వికారాబాద్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న కొడంగల్, తాండూర్, వికారాబాద్, పరిగి, మున్సిపాలిటీల పరిధిలో ఈ నెల 09వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి బృందాలు, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. కాగా, మున్సిపల్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఈ నెల 9వ తేదీ సోమవారం సాయంత్రం 5.00 గంటల నుండి 11వ తేదీ పోలింగ్ ముగిసేంత వరకు మద్యం షాపులను, కల్లు దుకాణాలను మూసివేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను పురస్కరించుకుని ఈ నెల 13న కూడా మద్యం, కల్లు దుకాణాలు మూసివేయాలని, కౌంటింగ్ ముగిసేంత వరకు డ్రై డే అమలు లో ఉంటుందని తెలిపారు. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీల పరిధిలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు ఈ నెల 10వ తేదీన సెలవు ఉంటుందని, పోలింగ్ రోజు ఈ నెల 11వ తేదీన ఎన్నికలు జరిగే మున్సిపాలిటీల పరిధిలో అన్ని ప్రవేటు / ప్రభుత్వ విద్యా సంస్థలు, కార్యాలయాలు, ప్రభుత్వ / ప్రైవేటు సెక్టార్ సంస్థలు , వాణిజ్య సంస్థలలో పని చేసే ఉద్యోగులకు వారి ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా సెలవు ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

# నేడు నర్కూడ సబ్ స్టేషన్ పరిధిలో పవర్ కట్- ఏఈ షేక్ బాషా

**మంగళవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంటు కోతలు విధిస్తున్నట్లు ప్రకటించిన అధికారులు**



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 9(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం నాడు కరెంటు కోతలు విధిస్తున్నట్లు శంషాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ షేక్ బాషా ప్రకటించారు. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కరెంటు కోతలు అమలులో ఉంటాయని ఆయన వెల్లడించారు. విద్యుత్ సబ్ స్టేషన్ లో సాధారణ మరమ్మత్తులు చేపట్టడానికి గాను మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నర్కూడ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ కోతలు విధిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలో నర్కూడ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని నర్కూడ, కవ్వగూడ, అమ్మపల్లి ఆలయం, చౌదరి గూడ, వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల, సుల్తాన్ పల్లి, బ్యూటీ గ్రీన్, కాచారం, మజీద్ గడ్డ, సదరన్ వెంచర్, పద్మావతి ఫంక్షన్ హాల్ ప్రాంతాల్లో కరెంటు కోతలు అమలులో ఉంటాయని ఏఈ షేక్ బాషా వెల్లడించారు. ఈ నేపథ్యంలో కరెంటు కోతల దృష్ట్యా ఆయా ప్రాంతాల ప్రజలు విద్యుత్ అధికారులతో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ తాండూరు ఆధ్వర్యంలో

- కందనెల్లి జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ కి అల్మారా స్పాన్సర్ చేసిన
- లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శరణు బసనప్ప
- ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా.+.మహేంద్ర కుమార్ రెడ్డి



తాండూర్ ఫిబ్రవరి 9:లయన్స్ క్లబ్ ఆఫ్ తాండూరు అధ్యక్షుడు శరణు బసప్ప ఆధ్వర్యంలోజోన్-2 రీజియన్ -2 డిస్ట్రిక్ట్ -320ఖ ,51 వ చార్టర్ నైట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా.+.మహేంద్ర కుమార్ రెడ్డి హాజరైన సందర్భంగా సల్లా గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమం సోమవారం రోజు రాత్రి 8 గంటలకు నిర్వహించడం జరిగింది.ఇటీవల షాద్ నగర్ లో జరిగిన రీజియన్ మీటింగ్ లో తాండూరు లయన్స్ క్లబ్ కు 14 అవార్డ్స్ రావడం పట్ల అభినందించడం జరిగింది. రీజియన్ చైర్మన్ లయన్ మనోహర్ రెడ్డి ,జోన్ చైర్మన్ లయన్ రాజు భయంకర్ , డిస్ట్రిక్ట్ కేబినెట్ సెక్రటరీ లయన్ తాళ్ళ అంజయ్య, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ రమేష్ చంద్ర పండిట్ పాల్గొనడం జరిగింది..ఈ కార్యక్రమం లో పెద్దేముల్ మండలం, కందనెల్లి జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ కి అల్మారా గవర్నర్ చేతుల మీద హెడ్మాస్టర్ శెట్టి శివ కుమార్,గ్రా౹౹ రాధాకృష్ణ గార్లకు డొనేట్ జరిగింది. స్పాన్సర్ లయన్ శరణ్ బసప్ప,లయన్ గౌరీ శంకర్. తాండూరు లయన్స్ క్లబ్ మెంబెర్స్ అందరు పాల్గొనడం జరిగింది.



నగరనిజం

10 మంగళవారం,ఫిబ్రవరి,2026

# అధికార పార్టీకి ఓటేద్దాం.. అభివృద్ధికి బాటేద్దాం

- 18వ వార్డు సమస్యల పరిష్కారమే నా లక్ష్యం
- 18వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బర్ల మంగ జగదీశ్వర్ యాదవ్



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 9 ( నగరనిజం ) : అధికార పార్టీకి ఓటేసి.. అభివృద్ధికి బాటలు వేయాలని 18వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బర్ల మంగ జగదీశ్వర్ యాదవ్ వార్డు ప్రజలను కోరారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు అభివృద్ధి కోసం తనను గెలిపించాలని కోరారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థి మంగ జగదీశ్వర్ యాదవ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి 18వ వార్డు పరిధిలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి నోచుకోని 18వ వార్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని అన్నారు. ప్రతి గల్లీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు, తదితర వసతులు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ప్రజల కష్టాలు తొలగించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యమిచ్చి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. 18వ వార్డు అభివృద్ధికి పూర్తి బాధ్యత తానే తీసుకుంటానని అన్నారు. ఇప్పటికే 18వ వార్డులో ఎమ్మెల్యే సహకారంతో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. గతంలో కౌన్సిలర్ గా పనిచేసి, ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలంతా నిండు మనస్సుతో చల్లని దీవెనలతో ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE